


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## గుంటూరు పల్నాడు

బుధవారం 19 నవంబర్ 2025 - పేజీలు 9




## అగ్నిపథ్.. దేశ సేవకు

# అద్భుత అవకాశం

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** అగ్నిపథ్.. దేశ సేవకు అద్భుత అవకాశం అని 12 ఎయిర్మెన్ సెలక్షన్ సెంటర్ కమాండింగ్ అధికారి వింగ్ కమాండర్ షేక్ యాకుబ్ అలీ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో సికింద్రాబాద్ 12 ఎయిర్మెన్ సెలక్షన్ సెంటర్ ఆధ్వర్యంలో భారత వైమానిక దళంలో అవకాశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వింగ్ కమాండర్ షేక్ యాకుబ్ అలీ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. భారత వైమానిక దళంలో వివిధ ఉద్యోగ అవకాశాలను ఆయన వివరించారు. దేశ సేవ కోసం యువత భారత వైమానిక దళంలో చేరాలని ప్రోత్సహించారు. అగ్నిపథ్ పథకం, దాని ప్రయోజనాలపై పూర్తి వివరాలను తెలిపారు. జిల్లా ఉపాధి కల్పన అధికారి

5 లో

## ప్రభుత్వ పథకాల సర్వేలకు

# నిర్దేశిత లక్ష్యాలతో ముందుకు

- మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలదే బాధ్యత - కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

**గుంటూరు కలెక్టర్, మేజర్ న్యూస్:** జిల్లాలో ప్రభుత్వ పథకాల సర్వేలకు నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేందుకు మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు క్షేత్ర స్థాయిలో పరిశీలించి సచివాలయ ఉద్యోగులను నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియోకాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవతో కలసి ఉపాధి హామీ పథకం,

వివరాలు 2లో...



" ఉపాధి హామీ పథకం ద్వారా పరిపాలన అనుమతులు మంజూరు చేసిన పంచాయితీ భవనాలు, సీసీరోడ్ల నిర్మాణం, పశువుల దాణా పంట సాగు, ఉద్యాన పంటల సాగు వారం రోజుల్లో ఖచ్చితంగా గ్రౌండింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా సూచించారు. వెంగళాయపాలెం చెరువు తరహా అభివృద్ధికి ఇతర గ్రామాల్లో దీనికి అనుగుణమైన చెరువులను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని చెప్పారు. పీఎంఏవై గ్రామీణ్ కు డిమాండ్ సర్వేను వేగవంతం చేయటానికి సచివాలయ ఉద్యోగులతో ఎంపీడీవోలు సమావేశం నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. "

## సీఎంఆర్ఎఫ్

# పేదల సంజీవని



5 లో

## విశాఖలో జరిగిన సిఐఐ

# సదస్సు అపూర్వం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** విశాఖపట్నంలో ఇటీవల జరిగిన సమ్మిట్ విజయవంతమైన సందర్భంగా గుంటూరు అరండల్ పేటలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల

5 లో

## డ్రగ్స్

# వద్దు బ్రో...!



**గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** యువత మత్తు, మాదక ద్రవ్యాలు భారీన పడరాదని జిల్లా ఉపాధి కల్పన అధికారి, దివ్యాంగుల శాఖ ఇన్ ఛార్జ్ సహాయ సంచాలకులు డి.దుర్గా భాయి పిలుపునిచ్చారు. యువత దేశ సంపద అని

5 లో

## ప్రాంగణ ఎంపికల్లో

# ఆర్.వి.ఆర్ ప్రతిభ

ఇన్ఫోసిస్‌లో 41 మందికి ఉద్యోగాలు

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** ప్రముఖ అంతర్జాతీయ ఐటీ సంస్థ ఇన్ఫోసిస్ నిర్వహించిన క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్‌లో 41 మంది బాలికలు ఎంపికై, సిస్టం ఇంజనీర్ హోదాలో 4 లక్షల రూపాయల ప్యాకేజీతో నియమింపబడటం ఆనందదాయకమని కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను మంగళవారం కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ మరియు కళాశాల సిబ్బంది అభినందించారు. ప్రతి సంవత్సరం దేశంలోని అగ్రశ్రేణి కంపెనీలు కళాశాలను సందర్శించి, విద్యార్థులకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ముందుకు రావడం తమ కళాశాల యొక్క విద్యా ప్రమాణాలకు, విద్యార్థుల నైపుణ్యాలకు నిదర్శనమని కళాశాల సెక్రటరీ




కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ.. సి ఎస్ బి ఎస్ విభాగం నుండి ఒకరు, డేటా సైన్స్ విభాగం నుండి 8 మంది, ఏ ఐ ఎమ్ ఎల్ విభాగం నుండి 7 మంది, ఐ ఓ టి విభాగం నుండి ఒకరు, సి ఎస్ ఈ విభాగం నుండి 16 మంది, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ విభాగం నుండి ఒకరు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం నుండి 6 మంది, ఎమ్ సి ఏ విభాగం నుండి ఒకరు మొత్తం 41 మంది విద్యార్థినులు ఎంపికయ్యారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ ఆర్ డి డైరెక్టర్ డా. కె. రవీంద్ర, ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ అధికారులు సి.హెచ్. శ్రీనివాసరావు, డా.కె. సురేష్ బాబు, వివిధ శాఖల విభాగాధిపతులు, ప్లేస్‌మెంట్ ఇన్‌చార్జులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**– అర్హులైన నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు చేరాలి – ఆధునిక వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించాలి: ప్రభుత్వ చీఫ్ విప్ జీవి**



**వినుకొండ మేజర్ న్యూస్:** ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జివి ఆంజనేయులు కోరారు. వినుకొండ మునిసిపల్ కౌన్సిల్ హాల్ నందు సోమవారం సాయంత్రం జరిగిన సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న చీఫ్ విప్ జీవి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు పేదల అభ్యున్నతే లక్ష్యంగా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులందరికీ అందించి కూటమి ప్రజాపాలనను ప్రతి ఇంటికి తీసుకువెళ్లాలని సూచించారు. తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం వచ్చే పండ్ల తోటల సాగుపై రైతులకు అవగాహన కల్పించి, ఆధునిక వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని తెలిపారు. అలాగే ప్రతి ఇంటికి సోలార్ పానెల్ పెట్టించే విధంగా చర్యలు తీసుకోవాలని, "సూర్య ఘర్" పథకం ఉపయోగాలను ప్రజలకు తెలియపరచాలన్నారు. ప్రజా సమస్యలను గుర్తించి సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. గత ఎమ్మెల్యే ఎలా దుర్భాషలాడారో అందరూ చూశారని, కానీ తమ సంస్కారం అది కాదని, ఉద్యోగులను గౌరవిస్తామని, ప్రేమిస్తామని, సహకారం అందిస్తామని, కష్టాల్లో ఉంటే ఆదుకుంటామని పేర్కొన్నారు. తనతో పాటు కూటమి నాయకుల సహాయ సహకారం కూడా అధికారులకు ఉంటుందని, వారి సమస్యల పరిష్కారానికి తోడు ఉంటామని హామీ ఇచ్చారు. అదే సమయంలో వినతుల విషయంలో జవాబుదారీతనంలో వ్యవహిరించాల్సి న అవసరం ఉందన్నారు. అనంతరం మాట్లాడుతూ ధ్రువపత్రాల కోసం ప్రజలను పదేపదే తిప్పకుండా సకాలంలో సేవలు అందించాలని, అందుకు సచివాలయాల ఇన్‌ఛార్జులు పూర్తి బాధ్యత తీసుకోవాలన్నారు. ఇదే విషయంపై సమావేశాలు ఏర్పాటు చేసి సిబ్బందికి స్పష్టంగా చెప్పాలని, ప్రజలకు ఏ విధంగా సేవ చేయాలో విధివిధానాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రతి వార్డు, బూత్‌లో ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని ఈ సందర్భంగా కోరారు. ఎవరైనా అవినీతికి పాల్పడడం, ప్రజలను ఇబ్బంది పెట్టడం జరిగితే అటువంటి ఉద్యోగులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో ప్రజా ప్రతినిధులు, వినుకొండ మండల వివిధ శాఖల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను చూడాల్సిన బాధ్యత పిల్లలదే

**ప్యానల్ న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు**




**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను చూడాల్సిన బాధ్యత పిల్లల పైన ఉందని సీనియర్ సిటిజన్స్, వృద్ధుల సంరక్షణ చట్టం చెబుతుందని పానెల్ న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం పట్టణంలోని పెన్షనర్స్ అసోసియేషన్ హాల్లో మండల న్యాయసేవాధికార కమిటీ చైర్మన్ మరియు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వి. విజయ్ కుమార్ రెడ్డి సూచనల మేరకు వయో వృద్ధులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభా అధ్యక్షులు గా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, పారా లీగల్ వాలంటీర్ జక్కుల లక్ష్మీనారాయణ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు జెట్టి సైదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్వెల శ్రీనివాసరావు వయో వృద్ధులకు కేంద్ర,రాష్ట ప్రభుత్వాలు తీసుకొన్న నిర్ణయాలు గురించి మరియు నిరాదరణకు గురిఅయిన తల్లిదండ్రులు వారి సంతానం నుంచి భరణం పొందే హక్కు ఉందని, తల్లిదండ్రులు బిడ్డలపై లేదా వారి వారసులపై వారి సంరక్షణ బాధ్యత చేపడతారు అనే ఉద్దేశ్యంతో వారి ఆస్తిని వారి వారసులకు చెందచేసిన అనంతరం వారు చూడని పక్షంలో వారి దగ్గర నుంచి తిరిగి పొందే హక్కు ఆ తల్లిదండ్రులు కు చట్టం కల్పించిందని వివరించారు. ఇంకా పలు చట్టాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జక్కుల లక్ష్మీనారాయణ,ప్రధాన కార్యదర్శి ప్రసాద్,దివ్వెల శ్రీనివాసరావు,జెట్టి సైదులు,పోతులూరయ్య ,పారా లీగల్ వాలంటీర్ షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ బీసీ మైనార్టీల హక్కుల సాధనకు పోరాటం



**నరసరావుపేట, మేజర్ న్యూస్:** దేశవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలపై మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా నిరసన తెలియజేయడం జరిగిందన్నారు. సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, ఏరియా పార్టీ కార్యదర్శి చక్రవరం సత్యనారాయణరాజు అన్నారు. మంగళవారం నరసరావుపేట తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది వారు మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారులు వచ్చిన తర్వాత మైనార్టీల పైన మహిళ పైన దాడులు జరుగుతున్నాయని గిరిజనులకి అందాల్సినటువంటి విద్య వైద్యం అందడం లేదన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం ఈ దేశంలో ఉన్నటువంటి మైనార్టీలకి రక్షణ లేకుండా పోయిందని దాడులను వెంటనే నిలబదలు చేయాలని గిరిజన పుత్రులకు విద్య, వైద్యం తో పాటు మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందన్నారు. లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున దేశ వ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, సిపిఐ ఏరియా కార్యవర్గ సభ్యులు రోడ్డ అంజిరెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరావు, వెంకయ్య, కొండలు, ఏసు, జక్రం ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు ఆత్మవిశ్వాసానికి, శారీరక దృఢత్వానికి దోహదపడతాయి

**– బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాశ్ నారాయణ**



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** ఝాన్సీ లక్ష్మీభాయి శౌర్యం, ఆమె చూపిన దేశభక్తి, మహిళా సాధికారతపై విశదీకరించారు. అదేవిధంగా, యువతలో ప్రత్యేకించి బాలికలు క్రీడల్లో పాల్గొనడం ఎంత ముఖ్యమో, క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి, ఆత్మవిశ్వాసానికి, శారీరక దృఢత్వానికి ఎలా దోహదపడతాయో తెలుసుకోవాలని ఆంధ్రప్రదేశ్ బీజేపీ ప్రధాన అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాశ్ నారాయణ పేర్కొన్నారు. ఝాన్సీ లక్ష్మీభాయి జయంతి సందర్భంగా మంగళవారం ఉదయం గుంటూరు ఎన్టీఆర్ స్టేడియంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో "స్త్రీ శక్తి రన్నింగ్ కాంపిటిషన్" కార్యక్రమం నిర్వహించబడింది. గుంటూరు నగరంలోని పలు కాలేజీలకు చెందిన భారీ సంఖ్యలో యువ బాలికలు ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా ఆంధ్రప్రదేశ్ బీజేపీ ప్రధాన అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాశ్ నారాయణ హాజరై ఏబీవీపీ కార్యకర్తలు, బీజేపీ నాయకులతో కలిసి రన్నింగ్ పోటీలకు ఫ్లాగ్ ఆఫ్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఏబీవీపీ నాయకత్వానికి, పాల్గొన్న విద్యార్థినులకు నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఈదర శ్రీనివాసరెడ్డి, వెంకటేష్ రాయుడు మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనపై ఐటీఐలో అవగాహన



**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకాని మండలం తక్కెళ్లపాడులోని ఐటీఐలో నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలపై అవగాహనా కార్యక్రమం జరిగింది. ఎస్ఐ %ాఖ% మీరజ్ మాదక ద్రవ్యాల వినియోగం ప్రమాదాలను విద్యార్థులకు వివరించి, అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే 1972 కు సమాచారం ఇవ్వాలని కోరారు. నవజీవన్ ప్రోగ్రామ్ మేనేజర్ శేఖర్ బాబు, ఐటీఐ ప్రిన్సిపాల్ ఇమ్మానుయేల్ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.



# శిక్షణతో సామర్థ్యాలు మెరుగుపడతాయి.

**– మున్సిపల్ కమిషనర్ నంబూరి ఆనంద కుమార్**

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:** ప్రతి ఉద్యోగి తమ సామర్థ్యాలను మెరుగుపరుచుకునేందుకు శిక్షణా తరగతులు దోహద పడతాయని మున్సిపల్ కమిషనర్ నంబూరి ఆనందకుమార్ అన్నారు. మంగళ వారం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్, ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ గవర్నెన్స్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో పురపాలక సంఘ పరిధిలోని సిబ్బందికి ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. పర్యావరణ కార్యదర్శులకు, సంక్షేమ కార్యదర్శకులకు ,మౌలిక సౌకర్యాల కార్యదర్శులకు, పారిశుధ్య మేస్త్రీలకు,సత్తెనపల్లి పురపాలక సంస్థ కార్యాలయ కౌన్సిల్ హాల్ నందు ఘన వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ నిర్మూలన మరియు స్వచ్ఛ సర్వేక్షన్ వంటి అంశాలపై శిక్షణలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శిక్షణ తరగతులను ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులకు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నుండి శిక్షకులుగా తిరుపతి రావు , హరీష్ గారు ,పల్నాడు జిల్లా సమన్వయకర్త శివ పార్వతీ, గోపి విజయవాడ నుండి వచ్చి శిక్షణను ఇచ్చారు. విజయవాడ నుండి స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎండి, ఆర్డిఎంఏ, సిడియమ్ ఏ, యూట్యూబ్ లైవ్ సహాయంతో ప్రత్యక్ష పర్యవేక్షణ చేసి కార్యదర్శులకు స్వచ్ఛభారత్, స్వచ్ఛ సత్తెనపల్లి కొరకు దిశా నిర్దేశం చేశారు.

# సామాన్య భక్తులకు వైకుంఠద్వార దర్శనం కల్పించడం హర్షనీయం

**– ప్రభుత్వ చీఫ్ విప్ జీవి**



**వినుకొండ మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారి వైకుంఠ ఏకాదశి సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సామాన్య భక్తులకు వైకుంఠ ద్వార దర్శనాన్ని పది రోజులు పాటు కల్పిస్తూ టీటీడీ ప్రకటించడం హర్షనీయమని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ డిసెంబర్ 30వ తేదీ నుండి వచ్చే ఏడాది జనవరి 8వ తేదీ వరకు భక్తులకు ఈ ప్రత్యేక దర్శనవకాశం ఇస్తూ సాధారణ భక్తులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం సంతోషకరమన్నారు. వైకుంఠ దర్శనాల ప్రారంభమయ్యే మూడు రోజులు రూ. 300 దర్శనం, శ్రీవాణి దర్శనాలు రద్దుచేసి, జనవరి 2వ తేదీ నుండి 8వ తేదీ వరకు రోజుకు 15 వేలు రూ. 300 దర్శన టికెట్లు,1000 శ్రీవాణి దర్శన టికెట్లు రెగ్యులర్ పద్ధతిలో కేటాయించడం, మొదటి మూడు రోజులకు ఈ- డ్రిప్ ద్వారా టికెట్లు కేటాయించడం శుభపరిణామన్నారు. నవంబర్ 27 నుండి డిసెంబర్ 1వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ అవకాశం కల్పిస్తూ టీటీడీ ప్రకటించడం జరిగింది అన్నారు. డిసెంబర్ 2న లాటరీ విధానంలో ఎంపికైన వారికి టోకెన్లు కేటాయించారని, టీటీడీ వెబ్సైట్ తోపాటు, మొబైల్ యాప్, సిస్టం ద్వారా కూడా రిజిస్ట్రేషన్ టోకెన్ కేటాయింపు పారదర్శకంగా జరిపేందుకు టీటీడీ అవకాశం కల్పించిందన్నారు. అంతేకాకుండా వైకుంఠ ద్వార దర్శనం సందర్భంగా తిరుపతి తిరుమల ప్రాంత స్థానిక భక్తులకు జనవరి 6,7,8 తేదీల్లో రోజుకు 5000 టోకెన్లు కేటాయించిందన్నారు.


## పాస్‌పోర్టు పోయినది

చిన్నపరెడ్డి భార్గవి D/O సురేష్ రెడ్డి 38 సం.లు. తెలియజేయునది ఏమనగా ది.13-11-2025 న ఉ:11-30 సమయంలో నాకు కొత్తగా పాస్ పోర్టు వచ్చినందున, సదరు పాస్పోర్టు నెం. AF902572 ను మరియు ఇతర పేపర్లు తీసుకొని మా తల్లి గారు అయిన సంధ్యారాణి తో కలిసి జిరాక్స్ నిమిత్తము కవర్లో పెట్టుకొని ఏనుగుల బజార్లోని మా ఇంటి నుండి శివుడి బొమ్మ సెంటర్ లోని జిరాక్స్ షాపుకు వెళ్లి జిరాక్స్ తీసుకొని తిరిగి వచ్చు క్రమంలో మార్గ మధ్యమంలో జారి పడిపోయినవి. కావున ఎవరికైనా దొరికిన ఎడల ఈక్రింది ఫోన్ నెంబర్ కు తెలియపరచగలరు.
చిన్నపరెడ్డి భార్గవి, నరసరావుపేట.
సెల్‌నంబర్ : 7780449364

# పుస్తకాలు విద్యార్థుల నేస్తాలు




**గుంటూరు, మేజర్ న్యూస్:** స్టానిక టి జె పి ఎస్ కళాశాల ( స్వయం ప్రతి పత్తి ) గ్రంధాలయ విభాగం ఆధ్వర్యంలో గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులకు" భవిష్యత్తు లో కృత్రిమ మేధ పాత్ర " అనే అంశంపై వ్యాస రచన పోటీ జరిగినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి వి హెచ్ కామేశ్వర శాస్త్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కన్నా విద్యాసంస్థల డైరెక్టర్ కన్నా మాస్టారు ముఖ్య అతిధిగా విచ్చేశారు. వీరు మాట్లాడుతూ విద్యా సంస్థకి గ్రంధాలయం గుండె వంటిదని, విద్యార్థులు తప్పనిసరిగా గ్రంధాలయాన్ని వినియోగించుకుని జ్ఞానాన్ని పొందాలని చెప్పారు. అంతే కాకుండా పుస్తక పఠనం విద్యార్థుల మస్తిస్కాలను అభివృద్ధి పదంలో ముందుకు తీసుకువెళ్తాయాని చెప్పారు. ఈ వ్యాస రచన పోటీలలో పదవతరగతి విభాగం లో ఎస్ కె బి యం (ప్రధమ బహుమతి ), ది సెంట్రల్ స్కూల్ (ద్వితీయ బహుమతి ), ఇంటర్మీడియట్ విభాగం లో శ్రీ శారదా నికేతన్ (వరుసగా ప్రధమ,, ద్వితీయ బహుమతి ), ప్రోత్సహ బహుమతులు చలమయ్య, మాజేటి గురవయ్య, శారదా నికేతన్, ది సెంట్రల్ స్కూల్ పొందాయి. ఈ కార్యక్రమం లో పి జి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.అనితా దేవి, డిగ్రీ, పి జి గ్రంధాలయ శాఖాదిపతులు బి సాయి కళ, కె పద్మజ, గ్రంధాలయ సిబ్బంది డి లక్ష్మి సౌజన్య, కె నాగమ్మ, కె తులసి, యం విశ్వనాదం పాల్గొన్నారు.

# అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేసి మాకు న్యాయం చేయండి



**పెదకాకాని మేజర్ న్యూస్ :** చనిపోయిన వ్యక్తి బ్రతికి ఉన్నట్లు చిత్రీకరించి అక్రమ రిజిస్ట్రేషన్ కు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొని అక్రమ రిజిస్ట్రేషన్ ను రద్దు చేసి తమకు న్యాయం చేయాలని పెదకాకాని గ్రామానికి చెందిన దానబోయిన ఆంజనేయులు వారి కుటుంబ సభ్యులు పేర్కొన్నారు ఈ మేరకు పెదకాకాని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. వివరాల్లోకి వెళితే ఋ దానబోయిన ఆంజనేయులు తండ్రి దానబోయిన వెంకయ్య స్వార్జితముగా ది.30-06-1956వ తేదీన గుంటూరు జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు నందు ద.నెం. 1937/1956 రుగా రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజు రీత్యా సంక్రమించిన ఆస్తి పెదకాకాని మండలం, పెదకాకాని గ్రామ సర్వే నెం.669 నందు య.1-00 సెంట్లుగా ఉన్నది. ఈ భూమిని దానబోయిన వెంకయ్య దానబోయిన ఆంజనేయులు 26-04-1993వ తేదీన గుంటూరు లాలాపేట కు చెందిన గొట్టం కోటయ్య కుమారుడు గొట్టం వెంకటేశ్వరరావు నకు జనరల్ పవర్ఆఫ్ అటార్నీ యివ్వడం జరిగినది. దీంతో గొట్టం వెంకటేశ్వరరావు సదరు పొలమును రెసిడెన్షియల్ ఓపెన్ ప్లాట్లుగా విభజించి నివాసయోగ్య స్థలాలుగా అభివృద్ధి పరచకుండానే ప్లాట్లను అమ్మి రాబడిన సొమ్మును దానబోయిన వెంకయ్యకు దానబోయిన ఆంజనేయులకు యివ్వకుండా తన స్వార్ధానికే ఉపయోగించుకున్నాడని పేర్కొన్నారు ఈ విషయంపై దానబోయిన వెంకయ్య పలుమార్లు గొట్టం వెంకటేశ్వరరావుతో గొడవపడటం జరిగినట్లు తెలిపారు కాని గొట్టం వెంకటేశ్వరరావు ఇవేమి పట్టించుకోకుండా ప్లాట్లు అమ్ముకోవడం జరిగిందని తెలిపారు ది.26-04-1993వ తేది నుండి సదరు భూమి దానబోయిన వెంకయ్య కుటుంబం ఆధీనంలో ఉన్నట్లు తెలిపారు 15-10-2000వ తేదీన దానబోయిన వెంకయ్య మరణించినట్లు తెలిపారు ఆయన తదనంతరం ఆయన కొడుకుగా దానబోయిన ఆంజనేయులు తో పాటు కుటుంబ సభ్యులందరికీ వారసత్వంగా రాబడిన భూమిని సాగుచేసుకొనుచూ జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు . జి.పి.ఏ. చేసినటువంటి దానబోయిన వెంకయ్య మరణానంతరం జి.పి.ఏ ఒడంబడిక రద్దు కాబడుట వలన గొట్టం వెంకటేశ్వరరావుకి మా కుటుంబ స్వాధీనములో గల భూమికి ఎటువంటి సంబంధం లేదని తెలిపారు . అయితే గొట్టం వెంకటేశ్వరరావు ది.02-06-2023వ తేదీన భట్టిప్రోలు సబ్ రిజిస్ట్రారు ఆఫీసు నందు ద.నెం.1268/2023, 1269/2023, 1270/2023 ర్లుగా తప్పుడు పద్ధతి ద్వారా తప్పుడు విధానముతో 15-10-2000వ తేదీన మరణించిన దానబోయిన వెంకయ్య 2023లో జీవించియున్నట్లుగా చిత్రీకరించి కొంత భూమిని విక్రయించడం జరిగిందన్నారు ఈ విధముగా 23 సంవత్సరాల తరువాత తప్పుడు విధాన పద్ధతితో గొట్టం వెంకటేశ్వరరావు రాచవరపు లింగయ్య కుమారుడు రాచవరపు రవికి స్థలమును విక్రయించడం జరిగిందని తెలిపారు ఇటీవల ఆంజనేయులు తన పొలంలో పశువులను మేపుతుండగా గొట్టం వెంకటేశ్వరరావు, రాచవరపు రవి ఇరువురు వచ్చి పొలము ఖాళీ చేయమని దౌర్జన్యము చేస్తూ పలురకాలుగా దుర్భాషలాడి పొలములో నుండి వెల్లగొట్టడానికి ప్రయత్నించినట్లు తెలిపారు ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి అక్రమ రిజిస్ట్రేషన్ను రద్దు పరచి తమకు న్యాయం చేయవలసిందిగా దానబోయిన ఆంజనేయులు కోరారు ఈ మేరకు జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీకి పెదకాకాని తహసిల్దార్ కు పెదకాకాని ఎస్హెచ్ ఓ కు పెదకాకాని సబ్ రిజిస్ట్రార్కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు

# నియోజకవర్గంలో 19 సార్లు చెక్కుల పంపిణీ

**- ఎమ్మెల్యే బూర్ల**



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** ప్రత్తిపాడు టిడిపి క్యాంప్ కార్యాలయం నందు నియోజకవర్గ పరిధిలోని ముఖ్యమంత్రి సహాయనిది(%జవీ=ఖీ% ) చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని శాసనసభ్యులు డా.బూర్ల రామాంజనేయులు చేతుల మీదుగా బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ : కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో కేవలం గత 16 నెలల కాలంలోనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రత్తిపాడు నియోజకవర్గ పరిధిలో 19సార్లు చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. ఇప్పటివరకు ప్రత్తిపాడు నియోజకవర్గంలో 563 మందికి గాను 6కోట్ల84లక్షల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి బాధిత కుటుంబాలకు అందించడం జరిగింది. మంగళవారం ప్రత్తిపాడు నియోజకవర్గ పరిధిలోని 5 మండలాలలో 87 మందికి 64 లక్షల 87వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ అందజేశారు. ఆంధ్ర ప్రదేశ్ లో ఉన్న ఆపన్నులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రజలకు ఊరట కల్పిస్తున్నారు. ముఖ్యమంత్రి గారు ఎప్పుడూ బడుగు,బలహీన మరియు మధ్యతరగతి వర్గాల క్షేమానికే కృషి చేస్తుంటారు. ప్రజలు గత పాలనలో చెక్కుల కోసం ఎదురు చూస్తూ ఉండేవారు, నేడు చెక్కుల కోసం ఎదురు చూడాల్సిన అవసరం లేకుండా మేము సైతం ఉన్నామని ప్రభుత్వం ముందు ఉంటుంది. రేపు అన్నదాత సుఖీభవ కింద రైతుల ఖాతాలలో రూ.4 కోట్ల 80 లక్షల నిధులు మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని డివిజన్ ప్రెసిడెంట్లు, సెక్రటరీలు, వైస్ ప్రెసిడెంట్లు, కార్పొరేటర్లు, నాయకులు మరియు బాధిత కుటుంబాలు పాల్గొన్నారు.



# మాదకద్రవ్య రహితంగా మార్చేందుకు ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థినులు

**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దేశాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చేందుకు నాశక్తిమేరకు కృషి చేస్తానని దుగ్గిరాల బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్. శోభా దేవి ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేశారు. ఏ దేశానికైనా యువ. తే శక్తి ,సమాజం మరియు దేశాభివృద్ధిలో యువశక్తి ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని అందువల్ల మాదకద్రవ్య రహిత ప్రచారంలో యువత పాల్గొనడం చాలా ముఖ్యమని అన్నారు. మనం నషా. ముక్త్ భారత అభియాన్ కింద ఏకమై సమాజం కుటుంబం స్నేహితులు తోపాటు మనమందరం కూడా మాదక.ద్రవ్యరహితంగా ఉండేందుకు. ప్రతిజ్ఞ చేశారు ఆంధ్రప్రదేశ్ మాదక ద్రవ్యరహితంగా . మార్చేందుకు దృఢమైన సంకల్పంతో ప్రతిజ్ఞలో పాల్గొన్నారు.



# పార్టీ పురోభివృద్ధికి కృషి చేయండి

**పెదకాకాని మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పార్టీ పదవులు అందుకున్న నాయకులు పార్టీ పురోభివృద్ధికి కృషి చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ నెంబర్ మందపాటి శేషగిరి పేర్కొన్నారు గుంటూరు జిల్లా పెదకాకాని మండలం నంబూరు గ్రామానికి చెందిన గద్దల ప్రకాష్ ఇటీవల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడిగా నియమతులయ్యారు ఈ సందర్భంగా గద్దెల ప్రకాష్ మర్యాద పూర్వకంగా శేషగిరిని కలిశారు ఈ సందర్భంగా శేషగిరి మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకి సముచిత స్థానం అందించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని తెలియజేయడానికే పెదకాకాని మండలం నంబూరు గ్రామానికి చెందిన గద్దల ప్రకాష్ ను జిల్లా ఎస్.సి సెల్ ఉపాధ్యక్షుడిగా నియమించడం జరిగిందని సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ నెంబర్ మందపాటి శేషగిరి మంగళవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని,దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పై నిరంతరం పోరాడి వారి హక్కుల సాధన కోసం కృషి చేస్తానన్నారు.



# దేశవరం గ్రామంలో పొలం పిలుస్తోంది

**నకరికల్లు మేజర్ న్యూస్:** పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వరి పొలాలను పరిశీలించడం జరిగినది. ప్రస్తుతం వరి పొలాలు గింజ గట్టిపడి దశలో ఉన్నవి,వరిలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు మరియు పాము పొడ తెగులుమాగుడు తెగులు కనిపిస్తుందన్నారు. వాటి నివారణ మార్గాలను రైతులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ దిలీప్ కుమార్,గ్రామ వ్యవసాయ సహాయకులు పి. పవన్ మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సౌదీ మృతుల కుటుంబాలకు అండగా నిలుద్దాం

– దీనిపై సీఎం చంద్రబాబు నాయుడు గారితో చర్చిస్తా.. – మృతుల కుటుంబాల కోసం ప్రార్థించండి

– మౌజన్లు, ఇమామ్ లతో సమావేశమైన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** సౌదీలో మృతి చెందిన కుటుంబ సభ్యులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున అండగా నిలిచేందుకు తాను సీఎం చంద్రబాబు నాయుడుతో మాట్లాడతానని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. సౌదీ అరేబియాలో బస్సు ప్రమాద ఘటన మృతులకు సంతాపం తెలిపేందుకు స్థానిక తూర్పు శాసనసభ్యుల కార్యాలయంలో మంగళవారం ఇమామ్ లు, మోజన్లతో ఎమ్మెల్యే ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పవిత్ర యాత్రకు వెళ్లిన వారు అర్థంతరంగా తనువు చాలించటం చాలా విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషాద సమయంలో మృతుల కుటుంబ సభ్యులకు అందరూ అండగా నిలవాల్సి ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. మృతుల కుటుంబాల వేదనను ఎవరు తీర్చలేనిదని, వారికి ఆ భగవంతుడు తోడుగా నిలవాలని ప్రతి ఒక్కరూ ప్రార్థనలు చేయాలని ఇమామ్ లు, మౌజన్లకు సూచించారు. గుంటూరు నుంచి మక్కా యాత్రకు వెళ్లిన ముస్లిం సోదరులు క్షేమంగా ఉన్నారన్నారు. అనంతరం ఈ ఏడాదికి మౌజన్లు, ఇమామ్ ల గౌరవ వేతనం రూ.90 కోట్లు అందించినందుకు సీఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ముస్లిం మైనారిటీల సంక్షేమానికి, అభ్యున్నతికి, ఆర్థిక ప్రగతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ముస్లిం మహిళల ఆర్థిక స్వావలంబనకు విరివిగా సబ్సిడీపై రుణాలందిస్తున్నామని తెలిపారు. ఉపాధి శిక్షణతోపాటు స్కిల్ కమ్యూనికేషన్స్ ద్వారా జీవనోపాధి కల్పిస్తున్నట్లు వెల్లడించారు.

# విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలు



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:** గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మంగళవారం పట్టణంలోని జిల్లా గ్రంథాలయాల పరిషత్ శాఖ ఆధ్వర్యంలోని వైయస్సార్ శాఖా గ్రంధాలయంలో విద్యార్థులకు వకృత్వ, వ్యాస రచన పోటీలు నిర్వహించారు. కృత్రిమ మేధస్సుపై లాభాలు నష్టాలపై ,వ్యాసరచన, మానవ సంబంధాలు, వృధాశ్రమాలపై వకృత్వ పోటీలు జరిగాయి. ఆయా పోటీల్లో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, కస్తూరిబా బాలికల ఆశ్రమ పాఠశాల, సరస్వతి శిశు మందిర్ పాఠశాల నుంచి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. పోటీలలో విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సిబ్బంది రమేష్ ,రజిని ఆయా పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# వృద్ధులను ఆదరించటం అభినందనీయం

– రూరల్ ఎస్సై షేక్ అమీనుద్దీన్



**సత్తెనపల్లి , మేజర్ న్యూస్:** వృద్ధులను ఆదరించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని రూరల్ మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ షేక్ అమీనుద్దీన్ అన్నారు. రెంటపాళ్ల గ్రామానికి చెందిన కట్టెకోట శ్రీనివాసరావు మనవరాలు అయిన చిరంజీవి ఖ్యాతి అక్షర పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని మొల్లమాంబ అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. మంగళవారం జరిగిన కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన ఎస్. ఐ అమీనుద్దీన్ మాట్లాడుతూ కుటుంబంలోని పిల్లల పుట్టినరోజులు ఇటువంటి చోట్ల జరుపుకోవడం వలన పిల్లల్లో కూడా చిన్నప్పటినుండి సేవాభావం, క్రమశిక్షణ అలవడుతాయని చెప్తూ కట్టెకోట శ్రీనివాసరావును అభినందించారు. మరో అతిథి, జనసేన పార్టీ అధికార ప్రతినిధి అయిన తవిటి భావనారాయణ మాట్లాడుతూ తన మిత్రుడైన కట్టెకోట శ్రీనివాసరావు గత పది సంవత్సరాలుగా క్రమం తప్పకుండా వారి మనవరాలి పుట్టినరోజును పురస్కరించుకొని వృద్ధాశ్రమాలలో ఇటువంటి సేవా కార్యక్రమాలను చేపడుతూ, కార్యక్రమంలో తనను కూడా భాగస్వామ్యం చేస్తూ సేవా కార్యక్రమాలకు స్ఫూర్తినిస్తున్నారని తెలియజేశారు. అలాగే పుట్టినరోజు జరుపుకుంటున్న చిన్నారి ఖ్యాతి అక్షర ఉన్నత విద్యను అభ్యసించి మరింత ఉన్నత స్థాయికి ఎదిగి ఇటువంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహించే విధంగా చిరంజీవిని మీరందరూ ఆశీర్వదించవలసినదిగా ఆశ్రయం పొందుతున్న పెద్దలను అభ్యర్థించారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా జన విజ్ఞాన వేదిక అధ్యక్షుడు కంబాల శ్రీనివాసరావు, మారిశెట్టి వీరాంజనేయులు, పులిబండ్ల చిన్న వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# తారురోడ్డు పనులకు శంకుస్థాపన

– హాజరైన ఇంఛార్జి మంత్రి గొట్టిపాటి, ఎంపీ లావు



**నరసరావుపేట, మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గ పరిధిలోని ఉప్పలపాడు గ్రామం మీదుగా వెళ్తున్న నరసరావుపేట– వినుకొండ ఆర్ బి రోడ్డుకు అనుసంధానంగా యన్.టి.ఆర్ కాలనీ వరకు ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.85లక్షలతో నూతనంగా తారురోడ్డు నిర్మించనున్నారు. మంగళవారం శంకుస్థాపన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ముఖ్య అతిథులుగా జిల్లా ఇంఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరావు హాజరయ్యారు. ఈసందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యేలతో కలిసి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వినుకొండ రోడ్డు, ఉప్పలపాడు ఎన్టీఆర్ కాలనీ లేఅవుట్ బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో కూటమి నేతలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కార్తీక మాసం పురస్కరించుకుని అన్నాభిషేకం



**తెనాలి, మేజర్ న్యూస్ :** కార్తీక మాసం మాస శివరాత్రి సందర్భంగా స్థానిక మారీసు పేట లో వేంచేసి ఉన్న శ్రీ కోదండ రామస్వామి వారి దేవస్థానంలో 365 నర్మద బాణ లింగాలకు అన్నాభిషేకం మంగళవారం నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారని ఆలయ ధర్మకర్త శివానంద కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు కునపల్లి నారాయణస్వామి, లంక శివానంద కుమార్, లంక శివ ఆంజనేయ ప్రసాద్ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు దినమని ధనుష్ సుబ్రహ్మణ్య శర్మ నిర్వహించారు.



# గురజాల పాతపాటమ్మ దేవాలయంలో అన్నదానం

**గురజాల మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా గురజాల శ్రీ పాత పాటమ్మ దేవాలయంలో ప్రతి మంగళవారం వచ్చు భక్తులకు వృద్ధులకు స్మైల్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో దాతల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుంది ,ఈవారం అన్నదాన కార్యక్రమానికి సహకరించినటువంటి దాతలు గురజాల పట్టణానికి చెందినటువంటి యలగా లక్ష్మయ్య నాగలక్ష్మి దంపతులు సహాయ సహకారాలు అందించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్మైల్ ఫౌండేషన్ అధ్యక్షులు గుండా కాశీ విశ్వనాథం ఉపాధ్యక్షులు బండి రవి పాల్గొని వారి చేతుల మీదగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ అన్ని దానాల కంటే అన్నదానం చాలా గొప్పదని అలానే స్మైల్ ఫౌండేషన్ గురజాలలో ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని, స్మైల్ ఫౌండేషన్ చేసే ప్రతి కార్యక్రమానికి లక్ష్మయ్య సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలియజేశారు సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు, ఈ వారం అన్నదాన కార్యక్రమానికి సహకరించిన లక్ష్మయ్య ని దృశ్యాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో స్మైల్ ఫౌండేషన్ నెంబర్ గుండా సైదారావు, కొప్పు రావూరి సతీష్ , కనకం హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ శ్రీనివాసరెడ్డి సస్పెండ్, మరో డాక్టర్ కు షోకాజ్ నోటీసులు జారీ

**వినుకొండ మేజర్ న్యూస్:** వినుకొండ ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి పై పలువురు మహిళ డాక్టర్లు డైరెక్టరీ ఆఫ్ సెకండరీ హెల్త్ కు ఫిర్యాదు చేశారు... ఫిర్యాదు పై డీ సీ హెచ్చ్ ఎస్ ప్రసూన ను విచారణ జరిపి నివేదిక పంపాలని ఆ శాఖ డైరెక్టర్ చక్రధర్ బాబు (ఐఏఎస్) ఆదేశాలు జారీ చేయగా... నవంబర్ 4 న డీ సీ హెచ్చ్ ఎస్ ప్రసూన ఆసుపత్రి లో సిబ్బంది ని, డాక్టర్లను విచారణ జరిపి నివేదిక ను ఆ శాఖ డైరెక్టర్ కు అందజేశారు. ఈ సంఘటన పై డైరెక్టరీ ఆఫ్ సెకండరీ హెల్త్ డైరెక్టర్ చక్రధర్ బాబు ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి పై పలు ఆరోపణలు రావడంతో అతన్ని సస్పెండ్ చేస్తూ, మరోక డాక్టర్ సుధాకర్ విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు పై షోకాజ్ నోటీసులు జారీ చేసారు.

## నవ్యాంధ్ర దాసు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

# కార్తీక వన సమారాధన



**గుంటూరు,విద్య మేజర్ న్యూస్:** గుంటూరులోని నవ్యాంధ్ర దాసు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పేరేచర్ల గుప్తా మామిడి తోట నందు కార్తీక వన సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి 1500 మంది దాసులు హాజరయ్యి మహాశివుడికి ప్రీతిపాత్రమైన కార్తీక మాసంలో కార్తీక వన సమారాధన నిర్వహించి, ఆ భగవంతుని ప్రార్థిస్తూ, హరిదాసుల వారి యొక్క సాంప్రదాయ,సాంస్కృతిక కార్యక్రమాలతో, భక్తిశ్రద్ధలతో కోలాహలంగా కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషం. ముందుగా ఈ కార్యక్రమాన్ని నవ్యాంధ్ర దాసు సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మెండెం శ్రీనివాసరావు కమిటీ సభ్యులు అందరితో కలిసి ఉసిరి చెట్టుకు పూజలు నిర్వహించి కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి ఉన్నత స్థానాల్లో ఉన్న డాక్టర్లు, ఇంజనీర్స్, లాయర్లు, మీద పార్టీల రాజకీయ నాయకులు ఉన్నత స్థానాల్లోనీ ప్రభుత్వ ఉద్యోగస్తులు,అలాగే దాసు కులంలోని కొంతమంది ప్రముఖులను,ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, క్రొత్తగా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువకులను కుల సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అందరు కలిసి భోజన కార్యక్రమం నిర్వహించి పిల్లలు,పెద్దలు ఆహ్లాదంగా ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమాన్ని నవ్యాంధ్ర దాస్ సంక్షేమ సంఘం ఆహ్వాన కమిటీ డాక్టర్" మెండెం.శ్రీనివాసరావు, చెవుల. కోటి రామాంజనేయులు, వీధి పాండురంగ స్వామి, నేలటూరి.రవీంద్రబాబు, డాక్టర్ "చెవుల.ఏడుకొండలు,పోత్తూరి.చెన్నకేశవులు, మెండెం.ఈశ్వరరావు, చెవుల.సాంబశివరావు, చెవుల.నాగరాజు (రిపోర్టర్), నామాల. దామోదర్,డాక్టర్"పాణ్యం. గోవర్ధన్,వేలిశల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ పేదల సంజీవని

- రాష్ట్రంలో ప్రభుత్వాస్పత్రుల్లో కార్పొరేట్ వైద్యం
- జీజీహెచ్ లో అన్ని విభాగాలూ పటిష్టం
- రూ.19 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
- గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

మొదటి పేజీ తరువాయి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** సీఎం రిలీఫ్ ఫండ్ పేదల సంజీవని అని, కూటమి ప్రభుత్వంలో అరోగ్యానికి భద్రత అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నజీర్ అన్నారు. మంగళవారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే నసీర్ సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స తీసుకున్న నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ కింద రూ.19 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నియోజకవర్గంలో రూ.6.50 కోట్ల నిధులు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి పంపిణీ చేశామన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మాట్లాడుతూ తమ కుటుంబాల్లో వ్యక్తులు అనుకోకుండా అనారోగ్యానికి గురవడంతో అప్పుల్లో కూరుకుపోయామని తెలిపారు. ఎమ్మెల్యే నసీర్ ను సంప్రదించడంతో సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేయించి తమను ఆదుకున్నారని చెప్పారు. దీనికి సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే నసీర్ కు కృతజ్ఞతలు చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ వైద్యశాలలను ప్రైవేటుకు దీటుగా తీర్చిదిద్దుతున్నామని వెల్లడించారు. గుంటూరు జీజీహెచ్ ను ఆంధ్రలోనే ఆదర్శవంతంగా మారుస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షైక్ షాజీలా, కార్పొరేటర్లు చీప్డి, ముప్పావరపు భారతి, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పద్మావతి, సయ్యద్ అన్వార్, కొనాకళ్ళ సత్యం, పోతురాజు చంద్రశేఖర్, మొహమ్మద్ హాఫిజ్, చల్లా ఆంజనేయ ప్రసాద్, మహంకాళి నరసింహారావు, గొల్ల ప్రభాకర్, అబ్దుల్ సలీం, రబ్బానీ,మొవ్వ శైలజ, ఉస్మాన్, సూరె శ్రీనివాస్, బ్రహ్మసాని శ్రీను, సాయి బాబు, దినేష్, ముకుందరావు, మాజీ డిప్యూటీ మేయర్ గౌస్, మాజీ కార్పొరేటర్ ఈర్ల గురువయ్య, వంగర ఏడుకొండలు, మాలకొండయ్య, చెట్టు కనకరావు, అల్లం బాజీ, హుస్సిన్, సుబ్బారావు, కె ఎం ఈ హుస్సిన్, విజయ్ కుమార్, బాజీ, రఫీ, శ్రీను, ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

# 23.50 లక్షల చేప పిల్లలతో మీనోత్సవం కార్యక్రమానికి సిద్ధం

### - జిల్లా మత్స్యశాఖ అధికారి పి ఎన్ కిరణ్ కుమార్



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం పురస్కరించుకుని ఈ నెల 21 వ తేదీన గుంటూరు జిల్లాలోని తాడేపల్లిలో మీనోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించ తనిపెట్టినట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి పి ఎన్ కిరణ్ కుమార్ విలేకరులతో వెల్లడించారు. 23.50 లక్షల చేప పిల్లలను ఈ సందర్భంగా కృష్ణా నదిలో వదిలి పెట్టేందుకు సన్నహాలు చేస్తున్నట్లుగా ఆయన తెలిపారు. మత్స్యకారులకు ఉపాధి కల్పించడంతోపాటు వారి అభివృద్ధికై రాష్ట్ర ప్రభుత్వం మీనోత్సవం కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. నిడుబ్రోలులోని మత్స్య కేంద్రం నుండి 80 నుండి 100 ఎం.ఎం. సైజు కలిగిన చేప పిల్లలను తాడేపల్లిలోని పడవల రేవు వద్ద కృష్ణానదిలో వదిలి పెట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్, అలాగే మత్స్య శాఖ కమిషనర్ తో కలిసి ఈ కార్యక్రమాన్ని భారీ ఎత్తున ప్లాన్ చేస్తున్నట్లుగా ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎక్కడ చిన్నపాటి పొరపాటు కూడా జరగకుండా అవసరమైన అన్ని చేతులను దగ్గర ఉండి పర్యవేక్షిస్తున్నమన్నారు.

# డ్రగ్స్ వద్దు బ్రో..!

మొదటి పేజీ తరువాయి

భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని... దేశాన్ని ప్రగతి పథంలోకి నడిపించాల్సిన భాధ్యత యువతపై ఉందని అన్నారు. "నషా ముక్త భారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా మంగళవారం జె.కె.సి కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డ్రగ్స్ వద్దు బ్రో.. అంటూ నినదించారు. ఈ సందర్భంగా దుర్గాబాయి మాట్లాడుతూ యువతను కాపాడు కోవాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. మత్తు, మాదక ద్రవ్యాలుపై వారి దృష్టి పడకుండా చర్యలు చేపట్టాలని, మాదకద్రవ్యాల సంబంధిత కార్యకలాపాలను నివారించడానికి అందరు సమష్టి కృషి చేయాలని కోరారు. వివిధ కళాశాలలు, ఇతర విద్యా




సంస్థలలో మాదకద్రవ్యాల ఉనికి లేకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల వలన ఆరోగ్యం దెబ్బతింటుందని, కుటుంబ ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నం అవుతుందని చెప్పారు. కుటుంబంలో ఒక వ్యక్తి గాడి తప్పితే ఆ కుటుంబం విచ్చిన్నకరంగా మారుతుందని, యువత వీటిని గుర్తించాలని కోరారు. డ్రగ్స్ నియంత్రణకు పని చేసే స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు అందరూ సమైక్యంగా పనిచేసి సమాజంలో మాదక ద్రవ్యాలను రూపుమాపుటకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారాన్ని అందించేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు ఫోన్ చేయవచ్చని చెప్పారు. ఈ సందర్భంగా "నషా ముక్త భారత్ అభియాన్" ప్రతిజ్ఞను చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల సర్వేలకు

# నిర్దేశిత లక్ష్యాలతో ముందుకు

మొదటి పేజీ తరువాయి

గృహనిర్మాణం, గ్రామ,వార్డు సచివాలయాల సేవలు, రెవెన్యూ అంశాలపై ప్రత్యేక అధికారులు, రెవెన్యూ డివిజన్, మున్సిపల్ కమిషనర్లు మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం వేతనదారులకు జాబ్ కార్డులు, ఇకేవైసీకి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేయాలని ఆదేశించారు. అర్బన్ హౌసింగ్ లే అవుట్ లలో అవసరమైన మౌలిక సౌకర్యాల కల్పన ప్రతిపాదనలు మున్సిపల్ కమిషనర్లు సోమవారం నాటికి అందించాలన్నారు. ప్రజలు ఇంటివద్ద నుంచే ప్రభుత్వ సర్వీసులు వినియోగించుకునేందుకు వాట్సప్ గవర్నెన్స్ మనమిత్ర యాప్ పై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ సర్వీస్ లను మన మిత్రా యాప్ ద్వారా తీసుకుంటున్న వారి వివరాలను ఎంపీడీవోలు, తహశీల్దార్లు సేకరించాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయ సేవలకు సంబంధించి ఆటో డ్రైవర్ల సేవలో, తల్లికి వందనం నగదు జమ పెండింగ్ ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. సర్వేలలో నిర్లక్ష్యం వహించే సచివాలయ ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ అంశాలకు సంబంధించి గ్రామాల్లో జరుగుతున్న రీసర్వేలో జరిగిన మ్యూటేషన్లును సబ్ కలెక్టర్, ఆర్డీవో పూర్తి స్థాయిలో పరిశీలించాలన్నారు. సరిహద్దు వివాదాలు, విస్తీర్ణం తేడాల పై అధికారులు జారీ చేసిన స్పీకింగ్ ఆర్డర్లను మరోసారి తనిఖీ చేయాలన్నారు. జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ ఎపిఎఫ్ఐఆర్ లో రైతుల ఈకైవైసీ వెంటనే పూర్తి చేయాలన్నారు. రెవెన్యూ అర్జీల పరిష్కారం ముఖ్యంగా పోలాల సర్వేకు సంబందించినవి నిర్దేశించిన ప్రోసిజర్స్ ను తహశీల్దార్లు, సర్వేయర్లు ఖచ్చితంగా పాటించాలన్నారు. సుమోటోగా కాస్ట్ వెరిఫికేషన్ ను పూర్తి చేయాలని చెప్పారు. ప్రత్తి, ధాన్యం కొనుగోలు సజావుగా కొనసాగేలా మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, జిల్లా పరిషత్ సీఈఓ వి జ్యోతిబసు, సీపీఓ శేషశ్రీ, జిల్లా పంచాయితీ అధికారి సాయి కుమార్, డ్వామా పీడీ శంకర్, హౌసింగ్ పీడీ ప్రసాదు, పశుసంవర్ధక శాఖ జెడీఏ సత్యనారాయణ, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సాధికారిత అధికారి ప్రసూనా, సాంఘీక సంక్షేమ శాఖ డీడీ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.




# అగ్నిపథ్.. దేశ సేవకు అద్భుత అవకాశం

మొదటి పేజీ తరువాయి

డి. దుర్గాబాయి మాట్లాడుతూ అగ్నిపథ్ వంటి ఉద్యోగ అవకాశాలు యువతకు గొప్ప వరం అన్నారు. యువత ధైర్య సాహసాలకు, మేథో మదనానికి, నైపుణ్యానికి ఎంతగానో తోడ్పడతాయని చెప్పారు. పది, ఇంటర్ విద్యార్హతతో ఉద్యోగాలు పొందవచ్చని సూచించారు. ఎయిర్ ఫోర్స్ నర్సింగ్ రంగంలోనూ ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని చెప్పారు. శరీర ధారుడ్య పరీక్షలు, రాత పరీక్షలు ఉంటాయని వాటిని ప్రణాళికా బద్దంగా చేపట్టడం వలన విజయం సాధ్యం అన్నారు. ఇటువంటి అవకాశాలు యువత ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి రేణుక, జిల్లా సైనిక సంక్షేమ అధికారిణి గుణశీల, వివిధ కళాశాలలు, ఉన్నత పాఠశాలల విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

# విశాఖలో జరిగిన సి ఐ ఐ సదస్సు అపూర్వం

### - ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ వెల్లడి

మొదటి పేజీ తరువాయి

సమావేశంలో ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ పాల్గొని ఆయన మాట్లాడారు సీఐఐ వంటి అంతర్జాతీయ వేదికల్లో పెట్టుబడులను ఆకర్షిస్తూ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన దిశను నిర్దేశిస్తున్నారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా, ఐటీ శాఖల మంత్రివర్యులు నారా లోకేష్ కూడా రాష్ట్ర పెట్టుబడి వాతావరణానికి నూతన వేగాన్ని అందిస్తున్నారు. ప్రభుత్వ పాలనలో పెట్టుబడులు పారిపోవడం, పరిశ్రమలు మూతపడడం, యువతకు ఉద్యోగావకాశాలు తగ్గిపోవడయిఇవన్నీ వైసిపి పాలనలో జరిగిన చేదు సంఘటనలేనని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు , లోకేష్ నాయకత్వం తిరిగి రావడంతోనే సీఐఐ సదస్సులు, గ్లోబల్ ఇన్వెస్టర్ల సందడి, భారీ ఒప్పందాలు సాధ్యమై రాష్ట్రం మళ్లీ అభివృద్ధి దిశగా పయనిస్తోందని తెలిపారు. వైఎస్ఆర్సిపి చేస్తున్న విమర్శలు కేవలం రాజకీయ నాటకమని, కానీ వాస్తవ ఫలితాలు తీసుకొస్తున్నవి తెలుగుదేశం ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి చర్యలేనని ఆయన స్పష్టం చేశారు. పెట్టుబడులు%ౌ% పరిశ్రమలు%ౌ% ఉద్యోగాలు%ౌ% ఇవే నారా చంద్రబాబు నాయుడు విజన్బీ దీనికే ప్రపంచ పెట్టుబడిదారులు సానుకూలంగా స్పందిస్తున్నారని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ పేర్కొన్నారు.

## దీక్షారంబ్ స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రాం




**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** స్థానిక అమరావతి రోడ్డు లోని హిందూ ఫార్మశీ కళాశాలలో నూతనంగా ప్రవేశం పొందిన మొదటి సంవత్సరం బి.ఫార్మసీ, ఫార్మ డ, ఎం.ఫార్మసీ విద్యార్థులకు యూజీసీ వారి నిబంధనల మేరకు ఈనెల 11వ తేదీ నుండి ఆరు రోజుల పాటు 17వ తేదీ దీక్షారంబ్ స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రాం జరిగినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.ఎం.వి.నాగభూషణం తెలిపారు. మొదటి రోజున ప్రిన్సిపల్ కళాశాల గురించి, వివిధ డిపార్టు మెంటుల విభాగాధిపతులు డిపార్టుమెంటు ప్రొఫైల్ గురించి వివరించారు. ఆ తరువాత జరిగిన కార్యక్రమాలలో డాక్టర్ ఎం.సత్యనారాయణ ఆక్యుపంచర్ సైన్సు గురించి, యూని టెక్స్ ఓవర్స్యాస్ ఎడ్యుకేషన్, విజయవాడ వారు విదేశ విద్య గురించి, శ్రీ నిషార్ భాష, జి.రాజ్ కిషోర్ అండ్ టీం, సైబర్ సెల్, గుంటూరు వారు సైబర్ క్రైమ్, యాంటి ర్యాగింగ్ గురించి, కిమ్స్ హాస్పిటల్స్ వారు కాన్సర్ అవేర్ నెస్ గురించి, శ్రీ వి.సాంబశివ రావు, కోడ్ తంత్ర, హైదరాబాద్ వారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ గురించి విద్యార్థులకు వివరించారు. ఇంటక్ గుంటూరు చాప్టర్ కన్వీనర్ ఎస్.వి.యస్.లక్ష్మి నారాయణ స్టూడెంట్స్ తో ఇంటరాక్టివ్ సెషన్స్ నిర్వహించారు. ఎన్. తులసి ఉమా రాణి కళాశాల అకడమిక్ కమిటీల గురించి, పి.శ్రీవిద్య మానవతా విలువల గురించి, జి.పూర్ణిమ ప్లానింగ్ అండ్ సక్సెస్ గురించి, డాక్టర్ ఆర్. గోవిందరాజన్ రీసెర్చ్ మరియు నూతన ఔషధాల గురించి, ఎం.శ్రీ రేఖ పూర్వ విద్యార్థుల ప్రతిభ గురించి, డాక్టర్ యు. నీరజా కామాక్షి హెర్బల్ డ్రగ్స్ గురించి, డాక్టర్ ఎస్. ఉదయ వాణి లైంగిక వేధింపుల నివారణ గురించి, సి. హెచ్. ఆదిలక్ష్మి మెంటార్ గ్రూప్స్ గురించి, డాక్టర్ ఎన్.హేమకుమారి లైఫ్ స్టైల్ గురించి, జి.సుబ్బారావు లైబ్రరీ సేవల గురించి, డాక్టర్ కె. విజయభాస్కర్ కమ్యూనికేషన్ స్కిల్స్ గురించి, సి. హెచ్.ప్రసాద రావు ఎంటర్ ప్రెన్యూర్ షిప్ గురించి, డాక్టర్ వి.మౌనిక, డాక్టర్ జి.ఇందిరా ప్రియదర్శిని సాంస్కృతిక కార్యక్రమాల గురించి, సి.హెచ్ అజిత్ బాబు ఎన్ సి సి గురించి డాక్టర్ జవహర్ బాబు క్రీడల గురించి వివిధ సెమినార్ లలో ప్రసంగించారు. ముగింపు వేడుకలలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్. మధుసూదన రావు, విద్యార్థులకు దీక్షా రంబ్ పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ ను అంద జేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిపల్స్ డాక్టర్ పి. సీతారామయ్య, డాక్టర్ ఎ. ప్రత్యూష, దీక్షారంబ్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ డి. బ్రహ్మ శ్రీనివాసరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద మృతుడి కుటుంబానికి రూ.5 లక్షల బీమా చెక్కు అందజేత



**మంగళగిరి మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన యేళ్ళ రామారావు కుటుంబానికి రూ. 5 లక్షల చెక్కును మంగళవారం టీడీపీ నాయకులు అందజేశారు. మంగళగిరి 27వ వార్డులోని టిడ్కో గృహాసముదాయానికి చెందిన టీడీపీ సీనియర్ కార్యకర్త యేళ్ళ రామారావు రోడ్డు ప్రమాదంలో మరణించగా ఆ కుటుంబానికి మంజూరు అయిన టీడీపీ సభ్యత్వ ఇన్సూరెన్స్ సొమ్ము రూ. 5 లక్షల చెక్కును టీడీపీ నాయకులు మృతిని భార్య యేళ్ళ కోటేశ్వరమ్మకు అందించారు. ఈ సందర్భంగా కోటేశ్వరమ్మ మాట్లాడుతూ కష్టకాలంలో తమ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, మంత్రి నారా లోకేష్‌కు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. పట్టణ పార్టీ అధ్యక్షులు పడవల మహేష్ మాట్లాడుతూ కార్యకర్తలను ఆదుకునేందుకు సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ టీడీపీ సభ్యత్వం తీసుకున్నవారికి, బీమా సదుపాయం కల్పించడం బాధిత కుటుంబాలకు ఓ వరంలా నిలుస్తోందని పేర్కొన్నారు. టీడీపీ మొదటి నుంచి పార్టీ శ్రేణులకు అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, ఇండ్ల రజిని, చెన్నపట్నం సత్య, అబ్దుల్ షబీనా బేగం, గంజి శివసుధ, కొండా జనార్ధన్, జంజనం సాంబశివరావు, దివి జయశ్రీ, దండే శ్రీలక్ష్మీ, సలా లీలావతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు గ్రంథాలయాల ప్రాముఖ్యతను తెలుసుకోవాలి



**తెనాలి మేజర్ న్యూస్ :** గ్రంథాలయాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ, పుస్తక పఠనాన్ని ప్రోత్సహించేలా, గ్రంథాలయ ఉద్యమకారులు సేవలను స్మరిస్తూ నిర్వహిస్తున్న 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు మంగళవారం ఐదవరోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో తెనాలి మున్సిపల్ కమిషనర్ జాగారపు రామ అప్పలనాయుడు మాట్లాడుతూ మార్కులు, ర్యాంకులు అంటూ అటు తల్లిదండ్రులు ఇటు పాఠశాల యాజమాన్యాలు ఒత్తిడికి గురిచేస్తున్న ఈ రోజుల్లో విద్యార్థులు ప్రతి విషయాన్ని అర్థం చేసుకుని చదివితే అది ఎప్పటికీ మనకి గుర్తుండిపోతుంది అన్నారు. చిన్న చిన్న కథలతో పాటుగా నీతి పుస్తకాలు, కామిక్స్ పుస్తకాలు చదవాలన్నారు. గ్రంథాలయం సందర్శించి మహనీయుల జీవిత చరిత్రలు చదవడం వల్ల ఆలోచన ధోరణి పెరుగుతుందని, ఎక్కువగా పుస్తకాలు చదివే అలవాటు ప్రతి విద్యార్థి కలిగి ఉండాలన్నారు. మొబైల్ ఫోన్ల వాడకం తగ్గించి పుస్తక పఠనం వైపు పిల్లల ఆకర్షించేలా గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మున్సిపల్ శాఖవారు విధించే పన్నులలో గ్రంథాలయ సేవలు మరియు అభివృద్ధి కోసం టాక్స్ ఉంటుందని, ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలు ఉపయోగించుకోవాలని సూచించారు. మహిళా సాధికారత దిశగా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయుటకు త్వరలోనే ఈ మహిళా గ్రంథాలయంలో వర్క్ షాప్ నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ఈ అవకాశం పట్టణం లోని ఎక్కువ మంది మహిళలు ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు ఈ ఎల్వి అప్పారావు, గ్రంథాలయ అభివృద్ధి సంఘం కార్యదర్శి, స్వరలయ వేదిక వ్యవస్థాపకులు సాయి లక్కరాజు, తెనాలి పట్టణ ఆరోగ్యవిస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, గ్రంథాలయ అధికారిణి కడియాల సుజాత మాట్లాడుతూ విద్యార్థులు తరచూ గ్రంథాలయాన్ని సందర్శించి పుస్తకాలు ఎక్కువగా చదవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ అనే అంశంపై డ్రాయింగ్ పోటీలు ఆర్ట్ టీచర్స్ అలపర్తి వెంకటేశ్వరరావు, బెల్లంకొండ వెంకట్, మస్తాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో చల్లగాలి శ్రీదేవి, తన్నీరు శివ శంకర్, మెప్మా సీఎం ఏం విజయలక్ష్మి, హరికిషన్, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కేఆర్ కొండూరులో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని కంఠంరాజు కొండూరు గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను టిడిపి నాయకులు బాధితులకు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన టి.ధర్మారావు కి మంజూరైన 47, 450 రూపాయలు, కే.బుల్లిబాబుకి 25, 350 రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షురాలు కే.సం నేని శ్రీ అనిత, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు పోసాని వెంకట అప్పారావు, టి.రాంబాబు, టి.శంకర్, టి.నాగేశ్వరరావు, కే.సం నేని వాసు బాబు, ఇమ్రాన్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## మండల గ్రామాల్లోని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండలంలోని పలు గ్రామాల్లోని బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. ఈమ ని, మోరంపూడి, పెదకొండూరు పేరుగలపూడి గ్రామాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షురాలు కేసంనేని శ్రీ అనిత, జనసేన పార్టీ మండల అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ పసుపులేటి సాయి చైతన్య, నాయకులు కే.సం నేని వాసు బాబు, ఎం. ధనుంజయ, ఎస్. సీతారామ హే మంత్, ఎస్. రవి, కాబోతు దేవదాస్, అంచే మారుతి వరప్రసాద్, జి.జనార్ధన్, ఎన్.మురళి, డి.ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

## పట్లవీడులో వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం

- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన పడిపూజా మండపం
- ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే జూలకంటి దంపతులు
- మాల ధరించిన స్వాములు, భక్తులతో రద్దీగా పూజా ప్రాంగణం



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** వెల్దుర్తి మండలం పట్లవీడు గ్రామంలో శ్రీ శబరిమల అయ్యప్ప స్వామి వారి పడిపూజ మహోత్సవం సోమవారం భక్తి శ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బత్తుల అంకమరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ మహోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఆధ్యాత్మిక వాతావరణంలో తరిచారు. ఈ సందర్భంగా మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొని, పంచామృతాలు, వివిధ ద్రవ్యాలతో అయ్యప్ప స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కార్తీక మాసం చివరి సోమవారం సందర్భాన్ని పురస్కరించుకొని, మాల ధరించిన స్వాములు, భక్తుల కోసం నిర్వహించిన ఈ పడిపూజ మహోత్సవం ఆధ్యాత్మికతను పెంపొందించే పవిత్ర కార్యక్రమమని పేర్కొన్నారు. పడిపూజా మహోత్సవ ప్రాంగణమంతా శోభాయమానమైన విద్యుత్ దీపాల అలంకరణలు, అయ్యప్ప భక్తి గీతాల ఆలాపన, వేద పండితుల వేద మంత్రోచ్ఛారణలతో పట్లవీడు ఆధ్యాత్మికత నిండిన క్షేత్రంగా మారింది. కార్యక్రమంలో వెల్దుర్తి మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, స్థానిక భక్తులు పాల్గొని మహోత్సవాన్ని విజయవంతం చేశారు.

## దుగ్గిరాల శాఖ గ్రంథాలయంలో విద్యార్థు నులకు చిత్రలేఖనం వ్యాసరసన పోటీలు



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం వివిధ రంగాలలో విద్యార్థు నులకు పోటీలు నిర్వహించారు. ప్రజల్లో స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని నింపే దేశభక్తి గీతాలు, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. నేటి సమాజంలో గ్రంథాలయాల పాత్ర, గ్రంథాలయాల ఉపయోగాలు అనే అంశంపై వ్యాస రచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎస్. శోభా దేవి, ఉపాధ్యాయులు కే.శివశంకర్, ఎం. శ్రీధర్, బి.అనురాధ, ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ అధికారి బి.జ్యోతి, విద్యార్థు నులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండలం లోని పేరుగలపూడి గ్రామంలో అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ స్పందించి కుటుంబానికి బాసటగా నిలిచారు. గ్రామానికి చెందిన శృంగారపాటి లక్ష్మి నివాసగృహం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధం కావడంతో, స్పందించిన మంత్రి నారా లోకేష్ నిత్యావసర సరుకులతో పాటు 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గ్రామం లోని టిడిపి నాయకులు అందజేశారు. బాధితురాలు మంత్రి నారా లోకేష్ కి స్థానిక నాయకులకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ టి.అశోక్, గోగం నాగేశ్వరరావు, టి.పని శంకర్, యస్.నాగేశ్వరరావు, ఎన్.కనకయ్య, జి.పున్నారావు, కే.చంద్రశేఖర్, డి.సుబ్బారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## కార్తీక మాసం పురస్కరించుకుని అన్నాభిషేకం



**తెనాలి, మేజర్ న్యూస్ :** కార్తీక మాసం మాస శివరాత్రి సందర్భంగా స్థానిక మారీసు పేట లో వేంచేసి ఉన్న శ్రీ కోదండ రామస్వామి వారి దేవస్థానంలో 365 నర్మద బాణ లింగాలకు అన్నాభిషేకం మంగళవారం నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారని ఆలయ ధర్మకర్త శివానంద కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు కునపల్లి నారాయణస్వామి, లంక శివానంద కుమార్, లంక శివ ఆంజనేయ ప్రసాద్ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు దినమని ధనుష్ సుబ్రహ్మణ్య శర్మ నిర్వహించారు.

# మండల గ్రామాల్లో పబ్లిక్ ఫీడ్ బ్యాక్ తెలుసుకుంటున్న అధికారులు



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని కంఠంరాజు కొండూరు, చిలువూరు గ్రామల లో విజిట్ చేసి సర్వేల రిపోర్టులను అధికారులు తెలుసుకుంటున్నారు. మండల డిప్యూటీ ఎంపీడీవో కేజే నెహ్రూ మంగళవారం చిలువూరు గ్రామంలో సచివాలయమును సందర్శించి సర్వేల రిపోర్టులను తెలుసుకున్నారు. కంఠం రాజు కొండూరు గ్రామంలో సచివాలయమును. సందర్శించి పబ్లిక్ ఫీడ్ బ్యాక్ ను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దాస్ ఆంజనేయ స్వామి ఆలయం నందు ఆయుష్ వైద్య శిబిరం



**రాజుపాలెం మేజర్ న్యూస్ :** మండలంలోని కోట నెమలిపురి గ్రామంలోని దాస్ ఆంజనేయ స్వామి వార్షికోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆరోగ్యం శిబిరం నిర్వహించారు, వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యత తెలియపరచి, అక్కడికి వచ్చిన భక్తులకు శీతాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియపరిచి, ప్రజలు జాగ్రత్తలను పాటించాలని, వేడి ఆ హారాన్ని తీసుకోవాలని, చేతులు శుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత వాటి ప్రాముఖ్యత గురించి తెలియపరచి, అక్కడికి వచ్చిన భక్తులకు వైద్య పరీక్ష నిర్వహించి, దీర్ఘకాలిక వ్యాధులకు, తరుణ వ్యాధులకు, వ్యాధి నిరోధక శక్తి పెంచుకోవడానికి ఆయుష్ మందులను పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రమణారెడ్డి, నారాయణరెడ్డి, బ్రహ్మయ్య, సిరారెడ్డి, పూజారి గోవిందా చారి ఆధ్వర్యంలో ఆయుష్ మందులను పంపిణీ చేయడం జరిగింది, రాధమ్మ, రాణమ్మ వెంకటరామమ్మ, లక్ష్మీ, పూజారులు, భక్తులు, ఆయుష్ సిబ్బంది, లక్ష్మీనారాయణ యోగా టీచర్, వెంకటరమణ, గ్రామ పెద్దలు తిరుపతయ్య, తిరుపతిరెడ్డి, కృష్ణారెడ్డి, వెంకట్రెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

# మోరంపూడి గ్రామంలో రూ.1,02,029 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణి



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని మోరంపూడి గ్రామంలో రూ. 1,02,029 రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును మంగళవారం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన షేక్. దస్తగిరికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును పార్టీ అధ్యక్షు రాలు కేసం నేని శ్రీ అనిత, పార్టీ అధ్యక్షులు జి. సత్యనారాయణ, నాయకులు కె.శ్యాంబాబు, కే.సం నేని వాసు బాబు, కిషోర్, రమేష్, కరీముల్లా, కిరణ్ తదితరులు పాల్గొని పంపిణీ చేశారు.

# దాతలు ముందుకొస్తే పేదరికం దరిచేరదు
## - ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**వెల్దుర్తి మేజర్ న్యూస్ :** దాతృత్వం పెరిగితే పేదరికం గ్రామాల దరిచేరదని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. దుర్గి మండలం అడిగొప్పల గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ యాగంటి బాలకృష్ణ, టీడీపీ యువ నాయకుడు యాగంటి నరేష్ సేవలను ఆయన ప్రశంసించారు. అడిగొప్పల గ్రామానికి చెందిన విద్యార్థి మాశెట్టి భాస్కరరావు ఉన్నత చదువులకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న బాలకృష్ణ, నరేష్ లు పీ-4 బంగారు కుటుంబ విధానం ద్వారా విద్యార్థిని దత్తత తీసుకొని చదువులకు సహాయం చేయాలని ముందుకు వచ్చారు. బుధవారం వెల్దుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, ఎమ్మెల్యే జూలకంటి సమక్షంలో ఇద్దరూ చెరో రూ.50 వేల చొప్పున మొత్తం రూ.లక్ష ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ "పీ-4 విధానంలో దాతలు ముందుకొస్తే పేదరికం దరిచేరదు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పీ-4 బంగారు కుటుంబాల సంకల్పం ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే కార్యక్రమం. ఈ ఆలోచనకు చేతులు కలిపిన దాతలకు హృదయపూర్వక కృతజ్ఞతలు" అని అన్నారు. యాగంటి బాలకృష్ణ, నరేష్ లు చూపిన సేవాభావం యువతకు స్ఫూర్తిదాయకమని ఆయన అభినందించారు. ఇదే విధంగా నియోజకవర్గ పరిధిలో మరిన్ని దాతలు ముందుకు వచ్చి పేదల భవిష్యత్తు నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.

# నాణ్యమైన విద్యను అందిస్తున్న కూటమి ప్రభుత్వం
## - చీఫ్ విప్ జీవీ



**వినుకొండ మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తూ ఉపాధ్యాయుల నియామకంతో పాటు, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. స్థానిక ఎస్ఎస్పి కాలనీలో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను చీఫ్ విప్ జీవి ఆంజనేయులు, లీలావతి దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్ (1 వార్డు స్కూల్) పల్నాడు జిల్లాలోనే పెద్ద హైస్కూల్ అని 1350 మంది విద్యార్థులు ఉండగా తరగతి గదులు చాలక ఇబ్బందులు పడుతుండడంతో 8 అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం ప్రభుత్వం 1.20 కోట్లు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. తరగతి గదుల నిర్మాణం త్వరితగతిన నిర్మించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. విద్యార్థులకు మెరుగైన మౌలిక వత్తులు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించడం జరిగిందన్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో అరకొరగా చేయడమే తప్ప



నిర్మాణం పూర్తి చేయలేదని విమర్శించారు. పిల్లలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు నిధులు కేటాయించి పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. వైసీపీ పాలనలో ఒక్క టీచర్ పోస్ట్ కూడా నియామకం చేయకుండా ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థులకు విద్య అందని ద్రాక్షగా చేశారని విమర్శించారు. ఎన్డీఏ ప్రభుత్వం రాగానే మెగా డీఎస్సీ ఇచ్చి16347 టీచర్ల పోస్టులు భర్తీ చేయడం జరిగిందన్నారు. పేద పిల్లలకు కార్పొరేట్ విద్యను అందించేందుకు మంత్రి లోకేష్ బాబు మోడల్ స్కూల్ ఏర్పాటుచేసి నిష్ణాతులైన టీచర్లు నియామకం చేసి నాణ్యమైన విద్యను అందిస్తున్నారని వివరించారు. విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీరు అందించేందుకు గంగినేని రామయ్య ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ జక్రోల్ల, పివి సురేష్ బాబు, హై స్కూల్ ఉపాధ్యాయునిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతులకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి
## - కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** నగరపాలక సంస్థ పరిధిలోని అంకిరెడ్డిపాలెం దాసుల కాలనీలో తక్షణం మౌలిక వసతులైన డ్రైన్ల, నీటి సరఫరాకి బోర్ ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం దాసులకాలనీ ప్రజల ఫిర్యాదు మేరకు తక్షణం స్పందించి, నేరుగా కాలనీలోని పలు ప్రాంతాల్లో కమిషనర్ పర్యటించి, మౌలిక వసతుల కల్పనపై సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డ్ ల వారీగా మౌలిక వసతుల ఏర్పాటుపై తక్షణ చర్యలు తీసుకోవాలని, అందులో ప్రధానంగా డ్రైనేజి, త్రాగునీటి సరఫరాలకు అధిక ప్రాధ్యాన్యత ఇవ్వాలని ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. దాసుల కాలనీలో డ్రైన్ల నిర్మాణంకు, నీటి సరఫరాకు బోర్ ల



ఏర్పాటుకు 2 రోజుల్లో ప్రతిపాదనలు పూర్తిచేసి పనులు జరిగేలా చూడాలని డిఈఈ సతీష్ ని ఆదేశించారు. సమస్యలపై ప్రజలు అందించే ఫిర్యాదులు, ఆర్జీలను కూడా క్షేత్ర స్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలని, అలా కాకుండా నిర్లక్ష్యంగా ఉండే అధికారులు, సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సచివాలయ కార్యదర్శులు స్థానికంగా ఉండే సమస్యలను జాప్యం లేకుండా పరిష్కరించాలని, ఫైనాన్స్ తో కూడిన వాటిని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. శివారు ప్రాంతాల్లో పారిశుధ్య పనులపై ఫిర్యాదులు అందుతున్నాయని, ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టితో పనులు చేసేలా ఎస్ఎస్ లు పర్యవేక్షణ చేయాలన్నారు. అలాగే సచివాలయం పరిధిలో ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నారు.

# ఎస్ టి యు రాజుపాలెం మండల శాఖ నూతన కార్యవర్గ ఎన్నిక




**రాజుపాలెం మేజర్ న్యూస్ :** రాజుపాలెం మండల నూతన కౌన్సిల్ సమావేశము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజుపాలెం నందు షేక్ మీరాసా అధ్యక్షతన నిర్వహించడం జరిగినది.ఈ సమావేశంలో మండల అధ్యక్షులుగా కుంభా పురుషోత్తం, ప్రధాన కార్యదర్శిగా రత్తయ్య, ఆర్థిక కార్యదర్శిగా సంపత్ కుమార్, గౌరవ అధ్యక్షులుగా ఎస్ కె.నూహానుల్లా లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు ఎల్. వి.రామిరెడ్డి మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో ఎస్టియు ఎంతో బలంగా ఉందని ఇలా ఎస్టియు శాఖ పల్నాడు జిల్లాలోని అన్ని మండలాలలో బలోపేతంగా ఉండడానికి కారణం ఎస్టియు నాయకులు, కార్యకర్తలేనని కొనియాడారు. మరొక ముఖ్యఅతిథి ఎస్ఎం సుభాని మాట్లాడుతూ మండలానికి నేను స్థానికుడినని స్వగ్రామం రెడ్డిగూడెం అని, నా సొంత మండలంలో ఎస్టియు బలంగా ఉన్నందుకు ఆనందంగా ఉందని తెలిపారు. మరొక అతిథి అయిన కేజీబీవీ ఎస్ టి యు ఏ పి ల సంఘ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి అర్చన మాట్లాడుతూ జిల్లాలోని 24 కేజీబీవీ లలో ఏ సమస్య ఉన్నా వారికి అండగా నిలబడే ఏకైక సంఘం ఎస్ టి యు అని ఒక మాటలో కొనియాడారు. ఈ కౌన్సిల్ సమావేశానికి జిల్లా ఆర్థిక కార్యదర్శి ఏమండి, జిల్లా గౌరవ అధ్యక్షులు కరిముల్లా, రాష్ట్ర కన్వీనర్ ఏసురత్నం, భవన కన్వీనర్ ఏసయ్య, సత్తెనపల్లి ఏరియా కార్యదర్శి మహబూబ్ సుభాని, సత్తెనపల్లి మండల శాఖ అధ్యక్షులు వెంకయ్య, ముప్పాళ్ళ మండల శాఖ అధ్యక్షులు రామారావు, బెల్లంకొండ మండల శాఖ అధ్యక్షులు స్వాతి భాయి, దాచేపల్లి మండల శాఖ అధ్యక్షులు వెంకటేశ్వరరావు, రాజుపాలెం మండల నాయకులు నూహానుల్లా, షాహిద్ బాబా, రాజశేఖర్ బాబు, రాజేష్, శివ, నాగరాజు, తోట శ్రీనివాసరావు, సురేష్, అచ్చయ్య, ఎస్ టి యు నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాజేష్ రెడ్డి ప్రత్యేక పూజలు



**గుంటూరు, విద్య మేజర్ న్యూస్ :** కార్తీక మాసం ముగింపు దశకు చేరుకోవటంతో మంగళవారం గుంటూరు నగరంలోని శివాలయంను రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ జిల్లా అధ్యక్షులు మైలాపూర్ రాజేష్ రెడ్డి అధ్యక్షులుమంగళవారం స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేష్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ తన మేనకోడలు జన్మదినం సందర్భంగా నవంబర్ 25వ తారీఖున కొత్త పాల డైరీ ప్రారంభోత్సవం జరుగుతుందని తెలిపారు. ప్రజలందరికీ తక్కువ ధరలతో నాణ్యమైన పాలఉత్పత్తులను అందించటం జరుగుతున్నది అని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వియోగం చేసుకోవాలని కోరారు.

# రేవేంద్రపాడు లో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**రేవేంద్రపాడు మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండలం రేవేంద్రపాడు లో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కు ను టీడీపీ నాయకులు స్వయంగా భాదితుల ఇంటికి వెళ్ళి పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన ఇజ్జిగాని నాగేశ్వరరావు కి మంజూరైనా రూ. 52,724 లు, నల్లబోతుల రాజు కు రూ. 21,588 ల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. మండల పార్టీ అధ్యక్షులు కేసంనేని శ్రీ అనిత, గ్రామ పార్టీ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు కురగంటి నాగమల్లేశ్వరరావు, ఎంపీటీసీ కొప్పుల మధుబాబు, ఇజ్జిగాని శంకర్, కేసంనేని వాసుబాబు, ఉండవల్లి సాంబశివరావు తదితరులు ఈ చెక్కులను అందజేసిన వారిలో ఉన్నారు.

# ప్రేమించి పెళ్లిచేసుకున్న భార్యను హత్య చేసిన భర్త




– వివాహేతర సంబంధమే హత్యకు కారణం
– విచారణ చేపట్టిన మంగళగిరి రూరల్ పోలీసులు

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్య మరో యువకునితో వివాహేతర సంబంధం పెట్టుకుందన్న విషయం తెలిసిన భర్త ఆమెను హత్య చేసిన సంఘటన మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెంలో చోటుచేసుకుంది. మంగళగిరి రూరల్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు కాకినాడ జిల్లా పిఠాపురం కు చెందిన శంకర్ రెడ్డి పోరంకి కి చెందిన పెదసింగి లక్ష్మీపార్వతి (29)ని గత ఐదేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. భర్త శంకర్ రెడ్డి తన భార్య తో కలిసి మచిలీపట్నంలో స్వీట్స్ అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో వ్యాపారంలో నష్టం రావడంతో పాటు గత కొంతకాలం నుంచి భార్యాభర్తల మధ్య మనస్పర్థలు చోటుచేసుకున్నాయి. దీంతో భర్త శంకర్ రెడ్డి తన భార్య లక్ష్మీపార్వతిని విడిచి గత ఐదు నెలల క్రితం పిఠాపురం వెళ్లిపోయాడు. దీంతో లక్ష్మీపార్వతి మంగళగిరి– తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధిలోని యర్రబాలెం పుచ్చలపల్లి సుందరయ్య రోడ్డు లోని ఓ భవనంలో చినకాకానికి చెందిన ఎలక్ట్రీషియన్ మహేష్ తో కలసి సహజీవనం సాగిస్తోంది. విషయం తెలుసుకున్న ఆమె భర్త శంకర్ రెడ్డి మంగళవారం యర్రబాలెం చేరుకున్నాడు. ఇంట్లో ఒంటరిగా నిద్రిస్తున్న భార్యను గొంతు నులిమి హత్య చేసి పారిపోయాడు. గమనించిన స్థానికులు మంగళగిరి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న మంగళగిరి రూరల్ సీఐ బ్రహ్మం, ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ హుటా హుటిన సంఘటనా ప్రాంతానికి చేరుకొని ఆధారాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యుత్తు మీటరు విషయమై జరిగిన ఘర్షణలో మాజీ కౌన్సిలర్ భర్త మృతి

## – తన భర్తను గొంతు నులిమి హత్య చేశారంటూ భార్య ఫిర్యాదు



**మంగళగిరి మేజర్ న్యూస్ :** విద్యుత్తు మీటరు విషయమై జరిగిన ఘర్షణలో మాజీ కౌన్సిలర్ భర్త మృతి చెందాడు. అయితే తన భర్తను గొంతు నులిమి హత్య చేశారని భార్య మంగళగిరి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి ఆత్మకూరులోని ఓ అపార్ట్ మెంట్ లో పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ దామర్ల పద్మజ, ఆమె భర్త దామర్ల రాఘవేంద్ర రావు లు నివాసం ఉంటున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం అదే అపార్ట్ మెంట్ లో నివాసం ఉంటున్న హుస్సేన్ కు రాఘవేంద్రరావుకు విద్యుత్తు మీటరు విషయమై ఘర్షణ జరిగింది. ఈ క్రమంలో హుస్సేన్ రాఘవేంద్ర రావు గొంతుపట్టుకున్నాడు. అదే సమయంలో ఇరువురి కుటుంబ సభ్యులు సర్ది చెప్పారు. అయితే కొద్ది సేపటి అనంతరం రాఘవేంద్రరావు ఒక్కసారిగా కుప్పకూలిపోయి మృతి చెందాడు. తన భర్తను హుస్సేన్ గొంతు నులిమిన కారణంగా మృతి చెందాడని భార్య పద్మజ మంగళగిరి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. రూరల్ సీఐ బ్రహ్మం, ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ లు సంఘటనా ప్రాంతానికి చేరుకుని విచారించారు. రాఘవేంద్రరావు మృతి దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎయిమ్స్ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కార్తీక మాసం మహా అన్నదానం



**మాచవరం మేజర్ న్యూస్ :** మాచవరంలోని భ్రమరాంబ సమేత చెన్న మల్లేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని దాతలు మరియు దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవాలయంలోని చెన్నమల్లేశ్వర స్వామి భ్రమరాంబ అమ్మవారిని ప్రత్యేక అభిషేకాల అనంతరం సుందరంగా పూలతో అలంకరించారు ఆలయ ప్రాంగణంలో హోమ గుండాలు కలిశాలను ఏర్పాటు చేసి ఆలయ పూజారి బెల్లంకొండ సత్యానంద శర్మ ఆధ్వర్యంలో దంపతుల సమేతంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం శివాలయం ఆవరణలో వేలాదిమంది భక్తులకు గ్రామస్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఇలా ఎన్నో సంవత్సరాలుగా కార్తీకమాసంలో ఈ కార్తీక వనభోజనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని దేవస్థాన కమిటీ, భ్రమరాంబ సమేత చెన్న మల్లేశ్వర స్వామి దేవాలయం పూజారి బెల్లంకొండ సత్యానంద శర్మ తెలిపారు.

# కరీముల్లా కు నంది ఎక్స్ లెన్స్ అవార్డు ప్రధానం



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు షేక్ కరీముల్లా నంది ఎక్స్ లెన్స్ అవార్డు పురస్కారానికి ఎంపిక అయ్యారు. దాదాపు ఆయన మూడు పుష్కర కాలాల నుండి వివిధ పత్రికలలో, వివిధ ఛానల్లో పనిచేసిన అపార అనుభవం కరీముల్లా కు ఉంది. ఈ మేరకు సమాచారం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్రం వరంగల్ కు చెందిన రక్ష సోషల్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు బోయిని స్వరూప కరీముల్లా ను, నంది ఎక్స్ లెన్స్ అవార్డ్ ఎంపిక చేశారు. ఈ సందర్భంగా హన్మకొండ పట్టణంలోని వారాహి హోటల్ నందు జరిగిన నంది పురస్కార మహోత్సవం 2025 వేడుకలలో కరీముల్లా కు నంది అవార్డును ప్రధానం చేశారు. నంది అవార్డుతో పాటు రక్ష సోషల్ వెల్ఫేర్ సొసైటీ మెమొంటో, మెడల్, ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల నుండి ఎన్నోవేల ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వివిధ రంగాలలో సేవ చేసిన వారిని గుర్తించి వారికి ఈ అవార్డులు అందజేసి ఘనంగా సన్మానించినట్లు ఆ సంస్థ అధ్యక్షురాలు బోయిని స్వరూప విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా పిడుగురాళ్ల పట్టణానికి చెందిన పలువురు పాత్రికేయులు కరీముల్లాకు శుభాకాంక్షలు తెలిపారు.

# పాండురంగపేటలో చోరీ

**తెనాలి మేజర్ న్యూస్ :** తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగింది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పట్టణ పాండురంగపేటలోని కళారీ వైద్యశాల సమీపంలోని ఇంట్లో చోరీ జరిగి సుమారు ఐదు సవర్ల ఆభరణాలు అపహరణకు గురయ్యాయి. బాధితురాలు పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు త్రీ టౌన్ ఎస్ఐ ప్రకాశరావు కేసు మంగళవారం రాత్రి నమోదు చేశారు.

# అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి

**తెనాలి మేజర్ న్యూస్ :** వివాహిత అనుమానాస్పదస్థితిలో మతి చెందింది. వడ్డేశ్వరంకు చెందిన షేక్ హసీనా(28)ను పట్టణ సుల్తానాబాద్‌కు చెదిన షాజహాన్‌కు ఇచ్చి వివాహం చేశారు. మంగళవారం ఉదయం ఇంట్లో ఒక్కసారి గా కుప్పకూలి మతి చెందింది. మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మతి కింద త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

# మక్కా యాత్రలో ప్రమాదం

## – సంతాపం తెలిపిన ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

**మక్కా యాత్ర ప్రమాదంలో సజీవ దహనం అయిన 45 మంది హైదరాబాదీయుల మృతికి సంతాపం తెలిపారు – ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు**

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పవిత్రమైన మక్కాయాత్ర ప్రమాదంలో ఉమ్రా యాత్రకు వెళ్లిన 45 మంది హైదరాబాదీయులు సజీవ దహనం అవడం అనేది చాలా దురదృష్టకరం అని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఒక డ్రైవర్ చేసిన తప్పిదం వల్ల ఒకే కుటుంబానికి చెందిన విశ్రాంత రైల్వే ఉద్యోగి నసీరుద్దీన్ కుటుంబానికి చెందిన 18 మంది చనిపోవడం అంటే ఇది అంతులేని విషాదం. మాటలకు అందని విషాదం. ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా మక్కా దర్శనం చేసుకుని, అల్లాహ్ ని ప్రార్థించి అందరూ బాగుండాలని చెప్పి కోరుకుంటారు. కానీ ఈ యాత్రలోనే ఈమధ్య ఇంత పెద్ద ఎత్తున సంఘటన ఎక్కడ కూడా జరగలేదు. ఇది జరగటం అనేది దురదృష్టకరం అని దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, సంతాపం వ్యక్తం చేస్తున్నానని, అక్కడ ప్రభుత్వాలు ఇటువంటి సంఘటనలు జరగకుండా కూడా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.



# అభివృద్ధి పనులు నిర్దేశిత సమయంలోపు పూర్తి చేయాలి

## – కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టే అభివృద్ధి పనులను నిర్దేశిత సమయంలో పూర్తి చేయడానికి ఇంజినీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రజల రాకపోకలకు ఇబ్బంది కల్గించేలా విద్యుత్ స్థంభాలకు ఏర్పాటు చేసిన కేబుల్ వైర్లను తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం హౌసింగ్ బోర్డ్ కాలనీ, ఏటి అగ్రహారం, శ్యామల నగర్, నాయుడుపేట తదితర ప్రాంతాల్లో కమిషనర్ పర్యటించి, పారిశుద్ద్య, అభివృద్ధి పనులను పరిశీలించి, సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులను వేగంగా చేపట్టకుంటే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. కనుక ఇంజినీరింగ్ అధికారులు తమ పరిధిలోని జరిగే పనులను నిర్దేశిత గడువు మేరకు, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు. అలాగే ప్రధాన రోడ్ల వెంబడి విద్యుత్ స్తంభాలకు వివిధ రకాల కేబుల్స్ వేలాడుతూ ప్రజల, వాహనాల రాకపోకల సమయంలో అడ్డుపడి ప్రమాదకరంగా మారుతున్నాయని, వాటిని తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. శ్యామల నగర్ లో ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసిన భవనంను పరిశీలించి, పట్టణ ప్రణాళిక సచివాలయ కార్యదర్శులు భవన నిర్మాణ సమయంలోనే నిర్దేశిత అనుమతి పొందిన ప్లాన్ మేరకు నిర్మాణాలు జరిగేలా చూడాలన్నారు. పర్యటనలో ఈఈలు విష్ణు, కోటేశ్వరరావు, డిఈఈ రమేష్ బాబు, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# కార్తీక వన సమారాధన మహోత్సవమం తాసిల్దార్



**మాచవరం మేజర్ న్యూస్ :** సర్వమంగళ దాయకమైన కార్తీకమాస పుణ్యకాలంలో, మాచవరం తహసీల్దారు వారి కార్యాలయ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా మాచవరం మండలం మొర్జంపాడు సమీపంలోని శ్రీ బుగ్గ మల్లేశ్వర స్వామి వారి దేవాలయ ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన కార్తీక వన సమారాధన మహోత్సవానికి తాసిల్దార్ నాగమల్లేశ్వరరావు, డిప్యూటీ తాసిల్దార్ సదా స్రవంతి, శ్రద్ధావంతులైన కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు, వీఆర్ఏలు, తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు అండగా సీఎం సహాయనిది

## – శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ



**సత్తెనపల్లి మేజర్ న్యూస్:** కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిది అండగా నిలుస్తుంది శాసనసభ్యులుకన్నా లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం పట్టణం లోని రఘురామ్ నగర్ ప్రజావేదిక నందు నియోజకవర్గంలోని ముఖ్యమంత్రి సహాయ నిధికి చెందిన 23మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 14,64,050 ల విలువైన చెక్కులను కన్నా లబ్ధిదారులకు అందించారు ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో అవకాశం లేని వ్యాధులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక సాయం అందుతుందన్నారు. పేద వర్గాలకు ఇది ఎంతగానో తోడ్పడుతుందని వివరించారు. కార్యక్రమంలో దరువూరి నాగేశ్వరరావు , పట్టణ పార్టీ అధ్యక్షులు కరిముల్లా ముప్పాళ్ల మండల పార్టీ అధ్యక్షులు భక్తుల నాగేశ్వరరావు నాయకులు చౌటా శ్రీనివాసరావు స్థానిక నాయకులు లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

# కార్తీక మాసం మహా అన్నదానం




**మాచవరం మేజర్ న్యూస్ :** మాచవరంలోని భ్రమరాంబ సమేత చెన్న మల్లేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని దాతలు, దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవాలయంలోని చెన్నమల్లేశ్వర స్వామి భ్రమరాంబ అమ్మవారిని ప్రత్యేక అభిషేకాల అనంతరం సుందరంగా పూలతో అలంకరించారు ఆలయ ప్రాంగణంలో హెూమ గుండాలు కలిశాలను ఏర్పాటు చేసి ఆలయ పూజారి బెల్లంకొండ సత్యానంద శర్మ ఆధ్వర్యంలో దంపతుల సమేతంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం శివాలయం ఆవరణలో వేలాదిమంది భక్తులకు గ్రామస్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఇలా ఎన్నో సంవత్సరాలుగా కార్తీకమాసంలో ఈ కార్తీక వనభోజనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని దేవస్థాన కమిటీ, భ్రమరాంబ సమేత చెన్ను మల్లేశ్వర స్వామి దేవాలయం పూజారి బెల్లంకొండ సత్యానంద శర్మ తెలిపారు.

# నేడు రెండవ విడత అన్నదాత సుఖీభవ

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** అన్నదాత సుఖీభవ – పి.ఎం. కిసాన్ రెండవ విడత రైతుల ఖాతాల్లో ప్రభుత్వం బుధవారం నిధులు జమ చేయడం జరుగుతుందని వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం. పద్మావతి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో 1,06,329 మంది రైతుల ఖాతాల్లో రూ.70 కోట్లు జమ కానుందని చెప్పారు. ఇందులో అన్నదాత సుఖీభవ కింద రూ. 53.16 కోట్లు, పి.ఎం. కిసాన్ కింద రూ.16.84 కోట్లు జమ అవుతుందని వివరించారు. జిల్లా స్థాయి కార్యక్రమం లామ్ లో ఫామ్ ఆడిటోరియంలో బుధవారం మధ్యాహ్నం ఒంటి గంట నుండి 4 గంటల వరకు జరుగుతుందని అన్నారు. జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమం అన్ని నియోజక వర్గాల స్థాయిలోను, రైతు సేవా కేంద్రం స్థాయిలోను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

# రానన్న మూడు రోజుల్లో బకాయిలు చెల్లించాలి

– కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** నగరపాలక సంస్థ పరిధిలో త్రాగునీటి మీటర్లు కల్గిన కమర్షియల్ సంస్థలు, అపార్ట్మెంట్ వాసులు రానున్న 3 రోజుల్లో బకాయిలు చెల్లించకుంటే ట్యాప్ కనెక్షన్లు తొలగిస్తామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆయన మాట్లాడుతూ గుంటూరు నగరంలో జిఎంసి త్రాగునీటి మీటర్లు కల్గిన కమర్షియల్ సంస్థలు, అపార్ట్మెంట్ వాసులు నిర్దేశిత మీటర్ చార్జీలు చెల్లించడంలేదని, ఇప్పటికే షుమారు రూ.29 కోట్లు బకాయిలు ఉన్నాయని, 3 రోజుల్లో బకాయిలు చెల్లించకుంటే ట్యాప్ కనెక్షన్ లు తొలగిస్తామని తెలిపారు. ఇప్పటికే వార్డ్ ల వారీగా సచివాలయ కార్యదర్శుల ద్వారా పలుమార్లు బకాయిలు చెల్లించాలని తెలియచేసినా స్పందిచక పోవడం వలన ట్యాప్ లను డిస్ కనెక్షన్ చేయాలనే నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.

# బోళ్లా రామలింగేశ్వర స్వామి ఆలయంలో కోటి దీపోత్సవం



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** కార్తీకమాసాన్ని పురస్కరించుకొని పిడుగురాళ్ల పట్టణంలోని బోళా రామ లింగేశ్వర స్వామి ఆలయంలో కోటి దీపోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా ప్రారంభించారు. కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ వాణిజ్యవిభాగం అధ్యక్షులు పాండురంగ శ్రీను కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఈ కార్యక్రమం అర్చకులు వేదమంత్రాలతో ప్రారంభం కాగా, పూజ చేయించి కార్తీకదీపం ప్రాముఖ్యతను వివరించి దీపం వెలిగించారు. అలాగే భక్తులచే లక్ష దీపోత్సవం కూడా వెలిగించారు. కార్తీకమాసంలో దీపదానం సమర్పించడం అత్యంత పుణ్యకరమైనది. భక్తులు ఆలయాన్ని సందర్శించి స్వామివారి దర్శనం చేసుకొని ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు. శివారాధన కోటి జన్మల పుణ్యాన్నిస్తుందని భక్తులు నమ్ముతారు.